

# నవభూమి

## తెలంగాణ అనుబంధం

06 ఫిబ్రవరి,2025 గురువారం పేజీలు:4

www.epaper.navabhoomi.in

# బీసీ జనాభాను తగ్గించారు

## సమాధానం చెప్పాల్సిందే అంటూ డిమాండ్

- కులగణనపై ఎంపీ రాహుల్ గాంధీకి కేటీఆర్ సూటి ప్రశ్న



**హైదరాబాద్, ఫిబ్రవరి 5, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వేలో బీసీ జనాభాను తగ్గించి వారిని దారుణంగా వెన్నుపోటు పొడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తప్పులతడకగా లెక్కలు వేసి సర్వే పూర్తయిందని చెప్పడం ముమ్మాటికీ వెనకబడిన వర్గాలను మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి ఎమ్మెల్యే కేటీఆర్ లేఖ రాశారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వే పూర్తి చేసిందని లోక్ సభలో మీరు (రాహుల్ గాంధీ) చెప్పడం పార్లమెంట్‌ను తప్పుదోవ పట్టించడమేనని కేటీఆర్ మండిపడ్డారు. లక్షలాది మంది వివరాలు సేకరించకుండా సర్వే ఎలా పూర్తవుతుందని రాహుల్‌ని కేటీఆర్ ప్రశ్నించారు. పదేళ్ల కిందట అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల సంఖ్య 1.85 కోట్లుగా తేలిందని, రాష్ట్ర జనాభాలో ఇది 51 శాతంగా ఉందని కేటీఆర్ గుర్తు చేశారు. మైనారిటీల్లో ఉన్న బీసీలనూ కలిపితే ఆనాడు బీసీల సంఖ్య ఏకంగా 61 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. అలాంటిది పదేళ్ల తర్వాత కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వేలో బీసీల జనాభా 1.64 లక్షలకు ఎలా తగ్గిందని, 46 శాతానికి ఎలా పడిపోయిందో చెప్పాలని రాహుల్ గాంధీని ప్రశ్నించారు. దశాబ్ద కాలంలో బలహీన వర్గాల జనాభా తగ్గినట్టు చూపిన ఈ తప్పుడు లెక్కలను ఎవ్వరూ నమ్మే పరిస్థితుల్లో లేరని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. అసమగ్రంగా జరిగిన సర్వే పూర్తయిందని సాక్షాత్తూ దేశ అత్యున్నత చట్టసభలో పేర్కొనడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ధ్వజమెత్తారు.

**చూస్తూ ఊరుకోరు..**

అసెంబ్లీ సమావేశాల సాక్షిగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం కాంగ్రెస్ పార్టీకి లేదని తేలిపోయిందని కేటీఆర్ మండిపడ్డారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి, చివరికి కాంగ్రెస్ పార్టీపరంగా మాత్రమే సీట్లు ఇస్తామని చేతులెత్తేయడం మోసం కాకపోతే మరేంటని కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ చేసిన ఈ ద్రోహాన్ని చూస్తూ ఊరుకోవడానికి తెలంగాణలోని బీసీ సమాజం సిద్ధంగా లేదని రాహుల్‌ని లేఖలో హెచ్చరించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే బీసీ రిజర్వేషన్లు పెంచుతామని మీరిచ్చిన మాటను ఏడాది కాలంలోనే మంటగలిపి బీసీల గొంతు కోశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో లబ్ధి పొందడమే ఏకైక లక్ష్యంగా అబద్ధాలు ప్రచారం చేసి డిక్లరేషన్లకు ఘోరీ కట్టిన పాపం కాంగ్రెస్‌ను వెంటాడటం ఖాయమని అన్నారు

**చేతులు దులుపుకుంటారా?**

తెలంగాణలో అమలు చేయని హామీలను, ఇక్కడి ప్రజలకు అందిస్తున్నట్టు ఎలా ప్రచారం చేసుకుంటారని రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ కులగణన సర్వేను అంశాన్ని ఇతర రాష్ట్రాల్లోనూ వాడుకోవాలనే ఎత్తుగడలో భాగంగానే పార్లమెంట్‌లో దీని ప్రస్తావన తెచ్చారని ఆయన మండిపడ్డారు. కులగణన తప్పులను సవరించాల్సిన బాధ్యత మరిచి బంతిని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకోవాలని చూస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ బీసీ సంఘాల నేతలు ఏకంగా కులగణన నివేదికను చించివేసి నిరసన తెలిపారని, రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణన అంతా తప్పులతడకేనని చెప్పడానికి ఇంతకన్నా ఉదాహరణ ఇంకేం కావాలని అన్నారు. ఈ సర్వేతో బీసీలకు న్యాయం జరగకపోగా కాంగ్రెస్ సర్కార్ తీవ్రమైన అన్యాయం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు.

**ఎలా తగ్గింది?** పదేళ్లలో అగ్రవర్ణాల జనాభా పెరిగి, బీసీల జనాభా తగ్గడం ఎలా సాధ్యమో చెప్పగలరా? రాహుల్ గాంధీ అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. వెనకబడిన వర్గాల భవిష్యత్తును నిర్దేశించే కీలకమైన కోటాను తప్పులకుప్పగా తయారు చేయడం, కాంగ్రెస్ పార్టీకి బీసీల పట్ల ఉన్న నిలువెత్తు నిర్లక్ష్యానికి అద్దంపడుతోందని అన్నారు. తప్పుడు లెక్కల వల్ల రానున్న రోజుల్లో ఉద్యోగ, రాజకీయ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని బీసీ బిడ్డలు ఆందోళన వ్యక్తం చేస్తుంటే, వాస్తవాలు తెలుసుకోకుండా రాహుల్ గాంధీ మాట్లాడటం దారుణమన్నారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేసే ఈ ఫెయిల్యూర్ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని పార్లమెంట్‌లో రాహుల్ కోరడం మరో విడ్డూరమని అన్నారు.

**క్షమాపణ చెప్పాల్సిందే..**

ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక మరో మాట మాట్లాడే కాంగ్రెస్ నిజస్వరూపం ఏడాది కాలంగా అనేక రూపాల్లో బయటపడిందని కేటీఆర్ చెప్పుకొచ్చారు. బీసీల జనాభాను తగ్గించి చారిత్రక తప్పిదం చేసిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణలోని వెనకబడిన వర్గాలు ఎప్పటికీ క్షమించవని కేటీఆర్ ధ్వజమెత్తారు. గ్యారెంటీల పేరిట చేసిన గారడీని, డిక్లరేషన్ పేరిట చేసిన ఈ దగాను చూసిన తర్వాత వచ్చే స్థానిక ఎన్నికల్లోనే కాదు.. ఏ ఎన్నికల్లోనూ ఇక కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ వేదికగా బీసీ డిక్లరేషన్ ఓ నాటకమని, బీసీలకు స్థానిక ఎన్నికల్లో కల్పిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల హామీ బూటకమని తేలిపోయిందని చెప్పారు. ఈ మేరకు తెలంగాణ బీసీలకు రాహుల్ గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలంటూ కేటీఆర్ లేఖలో డిమాండ్ చేశారు

# రాష్ట్రంలో హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

- సచివాలయంలో హ్యామ్ (హైబ్రిడ్ అన్యూటీ మోడ్) రోడ్లపై ఆర్‌బీ అధికారులతో జరిగిన రివ్యూలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కామెంట్స్



**హైదరాబాద్, ఫిబ్రవరి 5, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో హైబ్రీడ్ అన్యూటీ మోడ్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలని అధికారులను ఆదేశించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. నియమ, నిబంధనలకు అనుగుణంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం చేయాలని అధికారులకు సూచించిన మంత్రి మండలం నుంచి జిల్లా కేంద్రానికి మిస్సింగ్ లింక్ రోడ్లు, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధానికి మిస్సింగ్ లింక్ రోడ్ల, అప్ గ్రేడేషన్ వంటి మూడు విభాగాలుగా నిర్మాణం హ్యామ్ రోడ్ల నిర్మాణంలో కన్సల్టెంట్లను గుర్తించి, డీపీఆర్ సిద్ధం చేయాలని ఆదేశం. లిమంచిగా ఉన్న రోడ్లను హ్యామ్ లోకి తీసుకువస్తే కన్సల్టెంట్లే బాగుపడుతరు కాబట్టి, అధికారులు హ్యామ్ రోడ్లను గుర్తించే క్రమంలో.. అత్యంత దారుణంగా ఉండి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న రోడ్లకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్ధేశం రోడ్ల నిర్మాణంలో డివైడర్లు, లైంటింగ్, రోడ్డు విస్తరణ, పేవ్ డ్ షోల్డర్స్ ఏర్పాటులో ప్రభుత్వ గైడ్ లైన్స్ పాటించేలా పకడ్బందీగా వ్యవహరించాలని తేల్చిచెప్పిన మంత్రి. 15 ఏండ్ల పాటు హ్యామ్ రోడ్డు తీసుకున్న సంస్థే పూర్తిగా మెయింటినెన్స్ చేయాల్సి ఉన్నందున రోడ్డు నాణ్యతలో రాజీపడకుండా ఉండేలే ప్రతీ ఇంజనీర్ జాగ్రత్తగా పనులను తనిఖీ చేయాలని సూచించిన మంత్రి. లిఇప్పటి వరకు మట్టి రోడ్డుగా ఉన్న రోడ్లను గుర్తిస్తే.. తన దృష్టికి తీసుకువస్తే వెంటనే మంజూరీ చేస్తానని అధికారులకు చెప్పిన ఇచ్చిన మంత్రి. అటవీ అనుమతులతో మట్టిరోడ్లుగా ఉన్న రహదారులను భవిష్యత్తులో బీటీగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించిన మంత్రి. ప్రజాధనంతో నిర్మిస్తున్న రహదారుల నిర్మాణంలో ఎక్కడా రాజీలేదని.. నాణ్యతలేని పనులు చేస్తే వెంటనే పనులను రద్దు చేస్తామని హెచ్చరించిన మంత్రి. హ్యామ్ రోడ్ల నిర్మాణాలకు సమయం కావాలని అడిగిన కన్సల్టెంట్ల అభిప్రాయాలను తోసిపుచ్చిన మంత్రి.. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. సంవత్సరం సమయం తీసుకుంటే ప్రమాదాల్లో చనిపోతే ఏవరు బాధ్యత వహిస్తారని నిలదీసిన మంత్రి. ఏ రోడ్డు నిర్మాణమైన రెండు, మూడు నెలల్లో ప్రారంభించేలా వేగంగా ముందుకు వెళ్లాలని ఆర్డర్. హ్యామ్ రోడ్ల మంజూరీ రాష్ట్ర పరిధిలోనే ఉన్నందును ఆర్ %acute;% బీ డిపార్ట్ మెంట్ వేగంగా అనుమతులు మంజూరీ చేస్తుందని.. కాబట్టి వెంటనే సర్వే, టెండర్ పూర్వ పనులను ప్రారంభించాలని ఆదేశం జిల్లా కలెక్టర్ స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయలను తీసుకోని ఎస్.ఈ., ఈఈ తో పాటు ఇతర అధికారులను కలుపుకొని హ్యామ్ రోడ్ల ను ఎంపిక చేసే ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాలు, దశాబ్ధ కాలంగా మరమ్మత్తులకు నోచుకోని రహదారులను తక్షణమే ఎస్టిమేట్స్ సిద్ధం చేసి షార్ట్ టెండర్స్ పిలిచి పనులు ప్రారంభించాలన్నారు. ఇప్పటి వరకు 82 నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు గుర్తించిన 1690.26 కిలోమీటర్ల రోడ్ల రిపేర్ల పనులను వెంటనే ప్రారంభించేలా టెండర్ పూర్వప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు మార్గనిర్ధేషణం చేశారు. సర్వీస్ రూల్స్ ప్రక్రియ పూర్తి చేసి ఇప్పటికే ఏఈఈ లను డీఈఈలుగా ప్రమోషన్లు ఇచ్చామని, ఈ నెలాఖరుకల్లా డీఈఈ, ఈఈ, ఎస్ఈ లకు ప్రమోషన్లు ఇచ్చే విధంగా కసరత్తు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.

# గోడకూలి ముగ్గురు మృతి



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ఎల్బీనగర్‌లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. స్థానికంగా ఉన్న ఓ హోటల్ సెల్లార్‌లో తవ్వకాలు చేపడుతుండగా గోడ కూలింది. ఈ ఘటనలో ముగ్గురు కూలీలు మట్టిపెడ్డల కింద పడి మరణించగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ మేరకు సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది స్పాట్‌కి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. గాయపడిన వ్యక్తిని శిథిలాలు తొలగించి బయటకు తీశారు. చికిత్స కోసం కామినేని ఆసుపత్రికి తరలించారు. మృతులు బీహార్‌కి చెందిన వారుగా గుర్తించారు. చనిపోయిన వారిలో ఒకరి మృతదేహాన్ని రెస్క్యూ సిబ్బంది బయటకు తీశారు.

# ప్రిన్సిపల్ తిట్టాడని.. భవనంపైనుంచి దూకిన టెన్త్ విద్యార్థి మృతి

**షాద్‌నగర్-నవభూమిబ్యూరో**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో విషాద ఘటన చోటు చేసుకుంది. ప్రిన్సిపల్ మందలించాడని తీవ్రమనస్తాపానికి గురైన 10వ తరగతి విద్యార్థి.. పాఠశాల భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాలుడు భవనంపైనుంచి దూకిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. బుధవారం సాయంత్రం బాధితుడు నీరజ్, మరో విద్యార్థి స్కూల్ భవనం సెకండ్ ఫ్లోర్‌లోని బాల్కనీలో మాట్లాడుకుంటుండగా.. వారిని తన గదికి పిలిపించుకున్న ప్రిన్సపల్ మందలించడం వల్లే తమ కుమారుడు ప్రాణాలు తీసుకున్నాడని అతని కుటుంబసభ్యులు చెబుతున్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

### ఆవిష్కరించిన వి9 న్యూస్ ఛానల్ చైర్మన్ తంగళ్ళపల్లి అరుణ్ కుమార్




**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 05 (నవభూమి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీ ప్రాంతంలో గల వి9న్యూస్ ఛానల్ కార్యాలయంలో బుధవారం రోజున ఛానల్ చైర్మన్ "తంగళ్ళపల్లి అరుణ్ కుమార్" చేతుల మీదుగా "సూర్య దిశ" తెలుగు దినపత్రిక (2025)నూతన క్యాలండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాస్వామ్య పరిరక్షణలో పత్రికల పాత్ర కీలకమని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తాయని ప్రజా సమస్యలు వెలికితీయడంలో "సూర్య దిశ" బేష్ అని కొనియాడారు. పత్రికలు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా పని చేస్తాయన్నారు. పత్రికలు ప్రజల పక్షం ఉంటూ ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకై పత్రికలు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సాయిని శ్రీకాంత్, ఆశ రవీందర్ పాల్గొన్నారు

## శ్రీ బాలాజీ జువెల్లర్స్ అండ్ పాన్ బ్రోకర్స్ షాప్ ప్రారంభించిన - ఎర్రబెల్లి దయాకర్ రావు





**రాయపర్తి ఫిబ్రవరి 5(నవభూమి)** రాయపర్తి మండల కేంద్రంలో శ్రీ బాలాజీ జువెల్లర్స్ పాన్ బ్రోకర్స్ షాప్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కార్యక్రమం లో బిల్లా సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్రావు ,ఎండినయిమ్, ముద్ర బోయిన సుధాకర్, పోగుల కొండ వేణు , అశ్రఫ్ అలీ ,పూస మధు, ఉబ్బని సింహాద్రి ,మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మామిడిలో సస్యరక్షణ చర్యలు పాటించాలి

**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 5:** మామిడి లో సరైన సమయంలో యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని మల్యాల శాస్త్ర పరిశోధన కేంద్రం ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ రైతులకు సూచించారు. గార్ల మండలం సీతంపేట గ్రామంలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆయన మాట్లాడుతూ రైతులంతా విధిగా వ్యవసాయ శాఖాధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ పంటలను సాగు చేయాలని, తరుముకొస్తున్న సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలన్నారు. మామిడి సాగు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చీడపీడలను నివారించేందుకు వాడాల్సి మందులు..

# కులగణన సర్వే విషయంలో కాంగ్రెస్ సర్కార్ వైఫల్యం..!

- బీసీలకు రాజకీయ అవకాశాలు లేకుండా కాంగ్రెస్ మరో మారు మోసం చేస్తోంది
- బీఆర్ఎస్ పార్టీ నేత, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి ధ్వజం
- చేతులు దులుపుకునేందుకే 42 శాతం అసెంబ్లీలో తీర్మానం..!
- సర్వేపై సొంత పార్టీ నాయకులే మండిపడుతున్నారని ఎద్దేవా
- స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ సర్కార్ కు చుక్కలేనంటూ సెటైర్లు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** కాంగ్రెస్ సర్కార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణన సర్వే వాస్తవాలకు విరుద్ధంగా ఉందని, ముఖ్యంగా బీసీ సామాజిక వర్గాలను మరో మారు మోసం చేయడానికి రేవంత్ రెడ్డి సర్కార్ చేసిన కుట్రలో భాగమేనని మహబూబ్నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. బీసీ జనాభాను తక్కువగా చూపి వారిని రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగకుండా చేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం పన్నాగం పనిందని ఆరోపించారు. బుధవారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం సకలజనుల సర్వే పేరిట నిర్వహించిన సర్వేలో బీసీల శాతానికి, ప్రస్తుతం కాంగ్రెస్ చేసిన సర్వే శాతానికి చాలా వ్యత్యాసం ఉందని గుర్తు చేశారు. కేవలం స్థానిక ఎన్నికల్లో ఎలాగైనా లబ్ధి పొందేందుకు, బీసీ కులాలను మభ్యపెట్టడానికి రేవంత్ రెడ్డి సర్కార్ సర్వే పేరుతో ప్రయత్నించి విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంకు చిత్తశుద్ధి ఉంటే స్థానిక సంస్థల్లో 42 శాతానికి పెంచి ఎన్నికల్లో పోటీ చేయాలని సవాల్ విసిరారు. కేవలం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు చేతులు దులుపుకునేందుకే అసెంబ్లీలో 42 శాతానికి తీర్మానించి కేంద్రానికి పంపడం జరిగిందని, ఇది తెలంగాణ బీసీ సమాజాన్ని అవమానించేందుకు పూనుకుందని మండిపడ్డారు. వాస్తవాలను వెల్లడిస్తున్న టిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలను జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసీలను తప్పుతోవ పట్టిస్తున్నారని విమర్శించారు. వాళ్లకు దమ్ముంటే స్థానిక సంస్థల్లో టిఆర్ఎస్ పార్టీ ప్రభంజనాన్ని ఆపాలని సవాల్ విసిరారు. సామాజిక, ఆర్థిక, విద్య ,రాజకీయ రంగాలలో బిసి కులాలు వెనుకబడ్డాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కారు అడ్డగోలు సర్వేలు చేయించిందని, బీసీలకు పూర్తి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి బీసీలను చిన్నచూపు చూస్తున్నారని, బీసీలకు పార్టీలో, పదవుల్లో ఏలాంటి అవకాశాలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగనన సర్వే విషయంలో సొంత పార్టీ నేతలే ప్రభుత్వంపై మండిపడుతున్నారని, కాంగ్రెస్ ఎమ్మెల్సీ బీసీలకు కులగణన సర్వేలో తీవ్ర అన్యాయం జరిగిందని బాహాటంగానే పేర్కొన్నారని, ఇంకా అనేకమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ తీరును దుమ్మెత్తి పోస్తున్నారని ఘాటు వ్యాకలు చేశారు. కులగణన విషయంలో ప్రభుత్వం నూటికి నూరు శాతం వైఫల్యం చెందిందని, రాష్ట్ర ప్రజలు, బీసీ సమాజం అన్ని విషయాలు గమనిస్తున్నారని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# నేత్రదానం ఎంతో గౌరవప్రదమైన విషయం

- లయన్స్ క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి




**రామగిరి–నవభూమి:** కల్వచర్ల గ్రామవాసి జాపతి రాజయ్య అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. వారి కుటుంబ సభ్యులు తన యొక్క నేత్రాలను దానం చేయుటకు ముందుకు రావడంతో. ఇట్టి విషయం లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్, కార్యదర్శి లింగమూర్తి ని సంప్రదించగా వెంటనే కరీంనగర్ నుండి ఎల్ వి ప్రసాద్ సంస్థ నుండి వచ్చిన టెక్నీషియన్ ప్రదీప్, లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యులు మేకల మారుతి యాదవ్ ఆధ్వర్యంలో జాపతి రాజయ్య నేత్రాలను సేకరించి హైదరాబాద్ కు పంపడం జరిగింది. అనంతరం మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ కళ్ళు మన శరీరంలో అత్యంత విలువైన భాగం కాబట్టి, వాటిని కాల్చివేయడం లేదా చనిపోయిన తర్వాత వాటిని పాతిపెట్టడం ద్వారా మనం దానిని వృధా చేయకూడదు. లక్షలాది మంది భారతీయులు కార్నియా అంధత్వంతో బాధపడుతున్నారు, నేత్రదానం ద్వారా మాత్రమే నయం చేయవచ్చునని. కంటి ముందు భాగంలో ఉండే కార్నియా అనే పారదర్శక కణజాలం కంటి శుక్లాలను అభివృద్ధి చేస్తే, గాయం వల్ల, వ్యాధి వల్ల పోషకాహార లోపం కారణంగా, ఒక వ్యక్తికి దృష్టి లోపం కలుగుతుందన్నారు. కొన్నిసార్లు పూర్తిగా దృష్టి ని కోల్పోతాడు అలా దెబ్బతిన్న కార్నియాను ఆరోగ్యకరమైన కార్నియా తో భర్తీ చేయడం ద్వారా కార్నియల్ అంధత్వం ను తగ్గించవచ్చు. ఇది నేత్రదానం ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. ఒకరికి దృష్టిని బహుమతిగా ఇవ్వడం ఎంతో గౌరవప్రదమైన విషయం అని అలాంటి గొప్ప నిర్ణయం తీసుకున్న జాపతి రాజయ్య కుమారులు శ్రీనివాస్, శేఖర్ కూతురు రమ మరియు కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ సభ్యులు నూక రమేష్, సమ్మయ్య, గొట్టెముక్కుల మల్లేష్, బిరుదు లక్ష్మణ్, కొట్టే వేణు, విరవెన సదానందం తదితరులు పాల్గొన్నారు



# రాయపర్తిలో గంజాయి కలకలం

## ఎట్టకేలకు పోలీసుల పట్టివేత






**రాయపర్తి ఫిబ్రవరి 5 (నవభూమి):** వరంగల్ రూరల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో గంజాయి కలకలం రేపింది. .రాయపర్తి బస్టాండు సమీపంలో అనుమాన స్పదంగా సంచరిస్తున్న ఒక వ్యక్తిని రాయపర్తి మండల పోలీస్ లు అదుపులోకి తీసుకొని విచారించగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వ్యక్తి వద్ద నుండి 2.5 కేజీల గంజాయిని స్వాధీనపరచుకొని నిందితుడిని విచారిస్తున్న రాయపర్తి ఎస్ హెచ్ ఓ కొంగ శ్రవణ్ కుమార్ తోపాటు కానిస్టేబుళ్లు సంపత్ కుమార్ మరియు ఇతరులు నిందితుడిని పట్టుకోవడంలో సహకరించారు. పోలీసులు చేసిన ధైర్యసాహసాలకు గ్రామస్తులు మండల ప్రజలు పోలీసులను అభినందించారు.

# కస్తూరిబా గాంధీ పాఠశాలను తనిఖీ చేసిన స్పెషల్ అధికారి హైమావతి

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడం ఆరోగ్యమైన సమాజ ఏర్పరచడం కోసం ప్రభుత్వం కృషి



**చేగుంట ఫిబ్రవరి 6 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లోని కస్తూర్బా గాంధీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా డి డబ్ల్యూవో, మండల స్పెషల్ ఆఫీసర్ హైమమతి ఆకస్మిక తనిఖీ చేశారు,ఆమె ఈ సందర్భంగా మాట్లాడతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలను తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు, అనంతరం పాఠశాలలో ఉన్నటువంటి వంట గదిని సందర్శించారు, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని,అలాగే విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి పేరు తేవాలని వారు విద్యార్థులకు కోరారు,ఈ కార్యక్రమం లో మండల అధికారులు, ప్రధానోపాధ్యాయురాలు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే:మాజీ మంత్రి సబితా

- రాష్ట్ర పాలనకు చరమ గీతం గీతం పాడాలి
- మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి







**వికారాబాద్ ఫిబ్రవరి 5 నవభూమి జిల్లా ప్రతినిధి-** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో బి ఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాక్షస పాలనకు తమరు గీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు చేవెళ్ల నియోజకవర్గం లోని వికారాబాద్ జిల్లా నవాబ్ పేటలో నిర్వహించిన లిరైతు ధర్నాకార్యక్రమంలో మాజీ మంత్రిసబితా ఇంద్రారెడ్డి మరియ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ప్రజలను మోసం చేసిందన్నారు. అన్ని రకాలుగా మోసపోయిన ప్రజలు ఇప్పుడు ప్రభుత్వం మీద ఆవేశంతో రగిలిపోతున్నారన్నారు. ? అప్పట్లో కెసిఆర్ కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దని ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమాన్ని పక్కన పెడుతుందని చెప్పిన మాటలను గుర్తు చేశారు.ప్రస్తుతం ఎక్కడ చూసినా రాష్ట్ర ప్రజలు మళ్ళీ కెసిఆర్ నే కోరుకుంటున్నారన్నారు, ఎలక్షన్లు ఎప్పుడు వచ్చినా సరే బి ఆర్ ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్ జి నాగేందర్ గౌడ్ ఇంద్రారెడ్డి ట్రస్ట్ చైర్మన్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి వికారాబాద్ జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ జిల్లా బీసీ కమిషన్ మాజీ సభ్యుడు శుభప్రద పటేల్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్ మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు గౌస్ మండల పార్టీ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి సీనియర్ బి ఆర్ఎస్ నాయకులు ఎల్లా కొండ పట్లోళ్ల భరత్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి ఆంజనేయులు వీరేందర్ గౌడ్ భరత్ మోమిన్ పేట మర్పల్లి ధరూర్ వికారాబాద్ నవాబుపేట శంకరపల్లి చేవెళ్ల మండలాల నుండి భారీ సంఖ్యలో బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# 30 ఏళ్లుగా ఉద్యమాలకు పోరాటాలకు ఎమ్మార్పీఎస్ ఊపిరి పోసింది

- రాష్ట్రంలో వర్గీకరణ చట్టబద్ధంగా అమలు అయ్యేవరకు మాదిగలు పోరాటం సిద్ధంగా ఉండాలి ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాదిగ, ప్రజా స్వామ్యం ఉద్యమాలకు ఊపిరి పోసింది, జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు క్యాసారం శంకర్రావు మాదిగ
- సుమారు 200 మందితో ఘనంగా షాబాద్ నుండి నాగర్ గూడ వరకు విజయోత్సవ బైక్ ర్యాలీ







**చేవెళ్ల, ఫిబ్రవరి 05 నవభూమి:** ఫిబ్రవరి 4న రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై అమలు దిశగా చర్చలు జరిపిన సందర్భంగా షాబాద్ మండలంలో ల ఎమ్మార్పీఎస్ నాయకులు విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మద్దిలేటి మాదిగ, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసారం శంకర్రావు మాదిగ హాజరయ్యారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు, కార్యకర్తలతో కలిసి షాబాద్ మండల కేంద్రంలో మందకృష్ణమాదిగ చిత్రపటానికి పూలమాలు వేసి క్షీరాభిషేకం నిర్వహించారు. అక్కడ నుంచి బైక్ ర్యాలీ సీతారాంపూర్ అంబేద్కర్ స్టాచ్ వరకు సాగింది. అక్కడినుండి నాగర్ గూడ కేంద్రం వరకు డప్పులతో పాదయాత్రగా తరలి వచ్చారు. నాగర్ గూడ కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మద్దిలేటి మాదిగ, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసారం శంకర్రావు ఎమ్మార్పీఎస్ జెండావిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు మద్దిలేటి మాదిగ మాట్లాడుతూ.. అత్యంత వెనుకబడిన వర్గాలకు సమన్యాయం, సామాజిక న్యాయం కొరకు ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం నేడు విజయం సాధించిందని అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై జరిపిన చర్చలు ఎస్సీ వర్గీకరణ అమలుకు కార్యచరణ మొదలైనట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అసెంబ్లీ ఆమోదించిన నేపథ్యంలో తెలుగు రాష్ట్రాలలో మాదిగలు ఉప కులాల ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకుంటున్నాం నేపథ్యంలో బుధవారం షాబాద్ మండలంలో సుమారు 200 మందితో ఈ విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు క్యాసారం శంకర్రావు మాదిగ మాట్లాడుతూ.. ప్రజా స్వామ్యం ఉద్యమాలకు ఊపిరి పోసిందన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ అలుపెరుగని పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ చివరి దశకు చేరిందని, ప్రభుత్వం ఇంకా అధికారికంగా ప్రకటన చేసేవరకు, వర్గీకరణ చట్టబద్ధంగా రాష్ట్రంలో అమలు అయ్యేవరకు మాదిగలు పోరాటం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. 30 ఏళ్లుగా ఉద్యమాలకు, పోరాటాలకు అండగా నిలిచిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో ప్రభుత్వం మంత్రిమండలి ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపిన నేపథ్యంలో మండలంలోని మాదిగలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు మద్దిలేటి మాదిగ, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శంకర్రావు మాదిగ, సీనియర్ నాయకుడు జోగు వెంకటయ్య, ఉపాధ్యాయులు దోస్వాడ నరసింహులు, షాబాద్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు అక్కముల జంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పామెన నర్సింలు, ఎమ్మార్పీఎస్ షాబాద్ మండల అధికార ప్రతినిధి మల్కి ప్రవీణ్, జోగు అశోక్, నరెడ్లగూడ సర్పంచ్ ముక్కు రవి, దోస్వాడ సర్పంచ్ రాములు, తాళ్లపల్లి సర్పంచ్ పెంటయ్య, దోస్వాడ రాజు, ఆశిగారి మల్లేష్, అక్కముల అంజయ్య, ఆషిగారి బాలరాజ్, మండలంలోని వివిధ గ్రామాల్లోని యువకులు నాయకులు పెద్దద ఎత్తున పాల్గొన్నారు

# ఎలక్ట్రానిక్ బైక్ షోరూం ప్రారంభించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి





**చేగుంట ఫిబ్రవరి 6 నవభూమి–** చేగుంట మండలం కేంద్రంలో ఎలక్ట్రానిక్ బైక్ షోరూంను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కార్యకర్త ఉల్లితిమ్మాయిపల్లి గ్రామం లిరాకేష్‌లి చేగుంట లో మెదక్ రోడ్ రైల్వే గేట్ వద్ద నూతన షో రూమ్ బ్రాంచ్ ను ప్రారంభించిన్నలి ప్రజలకు అందుబాటులో ఉండి సరసమైన ధరలకు ఇచ్చి అన్ని రకాలుగా ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారులిదుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ చేగుంట మండల శాఖ నాయకులు మండల నాయకులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ మొజమీల్ కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు %ఎం% తాయాబ్ రాంపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్ యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ దుబ్బాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సాయి కుమార్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కౌంశెట్టి సతీష్ నలిన్ గౌడ్ హరీష్ సంతోష్ జైల్సింగ్ నాయక్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు

### మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు మాదిగ

**వికారాబాద్ ఫిబ్రవరి 5 నవభూమి జిల్లా ప్రతినిధి–** మంగళవారం రాష్ట్ర



శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ రాష్ట్ర మంత్రు లు బట్టి విక్రమార్క దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర మాదిగ పోరాట సమితి అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మాదిగ హక్కుల దండోరా సమితి అధ్యక్షులు కొంగర శంకర్ మాదిగ ఉద్యమాల ఫలితంగా గత 30 సంవత్సరాల నుండి పోరాటాలు చేసి సాధించిన వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టడం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సాహస నిర్ణయమని మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులి గారి బాబు మాదిగ పేర్కొన్నారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాదిగ లు అందరూ ఏకతాటిపైకి వచ్చి మాదిగల హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు డప్పులకే బెగారితనానికి బానిస కాకుండా రాజకీయంగా కూడా మాదిగలు ఎదగాలని ఆయన సూచించారు సమాజంలో అగ్రవర్ణాలకు దీటుగా మాదిగలు ఎదిగి తీరాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్జీ-3 జిఎంకు వినతి పత్రం ఇచ్చిన పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ



**రామగిరి–నవభూమి:** రామగిరి మండలం సెంటనరి కాలనీ లోని సింగరేణి అర్జీ–3 ఏరియా జిఎం కార్యాలయంలో జిఎం నరేంద్ర సుధాకర్ రావు ని కలిసి ఆర్జీ–3 ఏరియా లోని పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో పన్నూర్ గ్రామ, జోన్–1, జోన్–2 మరియు %బ2,జ%2,శ్రీలంక కోటర్స్ ఏరియాలో విపరీతంగా దోమల బెడద తీవ్రంగా ఎక్కువగా ఉండటం వలన ఈ ప్రాంత ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంది కావున దోమల నివారణకు ఫాగింగ్ స్ప్రే చేయించగలరని వినతి పత్రం ఇచ్చిన పన్నూర్ తాజా మాజీ ఎంపీటీసీ చిందం మహేష్

# విద్యార్థుల నీటి సౌకర్యార్థం బోరు వేయించిన బీఆర్ఎస్ నాయకులు యాదయ్య గౌడ్

### అభినందించిన గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** పాఠశాల విద్యార్థుల తాగునీటి ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని తన సొంత ఖర్చులతో బోరు వేయించేందుకు ముందుకు వచ్చినట్లు కంసన్పల్లి టిఆర్ఎస్ పార్టీ నాయకులు యాదయ్య గౌడ్ తెలిపారు. బుధవారం ఈమెరకు ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో నీటి సమస్య పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గ్రామస్తులతో కలిసి ఆయన బోరు డ్రిల్ వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి సమస్య వాటిల్లకుండా తన వంతు సహకారం అందిస్తున్నట్లు యాదయ్య గౌడ్ తెలిపారు. ప్రాథమికొన్నత ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛందంగా బోరు వేసినందుకు గ్రామస్తులు యాదయ్య గౌడ్‌ను ప్రత్యేకంగా అభినందించారు

# నూతన బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన రామగిరి మండల బిజెపి నాయకులు

**రామగిరి–నవభూమి:** పెద్దపల్లి జిల్లా బిజెపి పార్టీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కర్రు సంజీవరెడ్డి ని రామగిరి మండల బిజెపి పార్టీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. అనంతరం పెద్దపల్లి నందన గార్డెన్ లో జరిగిన ప్రెస్ మీట్ లో ఆయనతో పాటు పాల్గొన్నారు. తర్వాత పార్టీ కార్యకర్తల తో నూతన అధ్యక్షుడు అనేక విషయాలపై చర్చించి రానున్న రోజులన్నీ బిజెపి వేనని అన్ని మండలాల్లో, గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్, పెద్దపెల్లి జిల్లా కౌన్సిల్ మెంబర్ తొట్ల రాజు నాయకులు కందుల రమేష్, నాంసాని మహేష్, రాసూరి అరుణ్, మైదం సందీప్ పాల్గొన్నారు.



# జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కళాబృందం వారికే అవగాహన సదస్సు మోమిన్ పేట ఎస్సై అరవింద్







**మోమిన్‌పేట–నవభూమి ప్రతినిధి–** మోమిన్ పేట పి ఎస్ పరిధిలోని హిజ్రా చిటంపల్లి గ్రామంలో వికారాబాద్ జిల్లా పోలీసు ఎస్.పి ఆదేశాల పైన వికారాబాద్ జిల్లా పోలీసు కళాబృందం వారిచే అవగాహన సదస్సు నిర్వహించనైనది. పోలీసు కళాబృందం వారిచే సైబర్ నేరాలపైన, బాల్య వివాహాల పైన, రోడ్డు ప్రమాదాల పైన, సీసీ కెమెరాల పైన, మూఢనమ్మకాల పైన పాటల రూపంలో అవగాహన నిర్వహించినారు. మరియు ఆడవారైనా మగవారైనా ఆత్మహత్యలు చేసుకోకూడదని తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మోమిన్ పెట్ ఎస్సై అరవింద్ మాట్లాడినారు, మరియు ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు అశోక్ ఇన్చార్జ్ హనుమంతు, ఆంజనేయులు, యాదయ్య వెంకటేష్, ప్రదీప్, మరియు మూమెంట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏ ఎస్ ఐ పుండరీకము హెడ్ కానిస్టేబుల్ బలరాం, కానిస్టేబుల్స్ మహేందర్ సాయికుమార్, గ్రామ ప్రజలు గ్రామ మాజీ సర్పంచ్ కాశీరాం, ఉప సర్పంచ్ సీతారాం మరియు యువజన నాయకుడు సుభాష్, తాండవాసులు గ్రామ ప్రజలు మహిళలు యువకులు పెద్దలు హాజరైనారు

# జమలాపురంపాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 5 :** మండల పరిధిలోని జమలాపురం ఉన్నత పాఠశాలకు ఆ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు రమేష్ గద్దల కిరణ్ డెస్క్ బెంచ్ లను ప్రధానోపాధ్యాయు రాలు నాగులంచ జ్యోతి శ్రీ కి బుధవారం అంద జేశారు.రమేష్ ఇండియన్ ఆర్మీలో పనిచేస్తున్నారు. కిరణ్ ప్రస్తుతం ఇండియన్ బోర్డర్ సెక్యూరిటీలో పనిచేస్తున్నారు.వీరిరువురు దేశ సరిహద్దుల్లో పనిచేస్తున్నప్పటికీ తాము చదువుకున్న పాఠశాలను గుర్తుంచుకొని విద్యార్థుల సమస్యలను తెలుసుకొని డెస్క్ బెంచీలను అందించి నందుకు హెచ్ఎం జ్యోతి శ్రీ వారిని అభినందించారు.వీరిని ఆదర్శంగా తీసుకొని పాఠశాల పూర్వ విద్యార్థు లు పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆమెకోరారు.